٢٩٢٩ - [ ٣١ ] ( لم تتم دراسته ) (٨٨٣/٢)

وَعَنْ مُحَمَّدِ بْنِ عَبْدِ اللهِ بْنِ جَحْشٍ قَالَ: كُنَّا جُلُوْسًا بِفِنَاءِ الْمَسْجِدِ حَيْثُ يُوْضَعُ الْجَنَائِزُ وَرَسُوْلُ اللهِ جَالِسٌ بَيْنَ ظَهْرَيْنَا فَرَفَعَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم بَصَرَهُ قِبَلَ السَّمَاءِ فَنَظَرَ ثُمَّ طَأْطَأَ بَصَرَهُ وَوَضَعَ يَدَهُ عَلَى جَبْهَتِهِ قَالَ: "سُبْحَانَ اللهِ سُبْحَانَ اللهِ مَا نَزَلَ مِنَ التَّشْدِيْدِ؟" قَالَ: فَسَكَتْنَا يَوْمَنَا وَلَيْلَتَنَا فَلَمْ نَرَ إِلَّا خَيْرًا حَتَّى أَصْبَحْنَا. قَالَ مُحَمَّدُ: فَسَأَلْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم: مَا التَّشْدِيْدُ الَّذِيْ نَزَلَ؟ قَالَ: "فِيْ الدَّيْنِ وَالَّذِيْ نَفْسُ مُحَمَّدٍ بِيَدِهِ لَوْ أَنَّ رَجُلًا قُتِلَ فِيْ سَبِيْلِ اللهِ ثُمَّ عَاشَ ثُمَّ قُتِلَ فِيْ سَبِيْلِ اللهِ ثُمَّ عَاشَ ثُمَّ قُتِلَ فِيْ سَبِيْلِ اللهِ ثُمَّ عَاشَ وَعَلَيْهِ دَيْنٌ مَا دَخَلَ الْجَنَّةَ حَتَّى يُقْضَى دَيْنُهُ". رَوَاهُ أَحْمَدُ وَفِيْ شَرْحِ السُّنَّةِ نَحْوُهُ.

2929. (31) [2/883-అపరిశోధితం]

ము'హమ్మద్ బిన్ 'అబ్దుల్లాహ్ బిన్ జ'హష్ (ర) కథనం: మేము మస్జిద్ ప్రాంగణంలో కూర్చొని ఉన్నాము. అక్కడే జనా'జహ్‌లు ఉంచబడేవి. ప్రవక్త (స) కూడా మా మధ్య కూర్చుని ఉన్నారు. ప్రవక్త (స) ఆకాశం వైపు చూసారు. మళ్ళీ తల దించుకున్నారు. అనంతరం తన నుదురుపై చేయిపెట్టి, "సుబ్'హానల్లాహ్, సుబ్'హానల్లాహ్ ఎంత కఠినమైన విషయం అవతరించింది," అని అన్నారు. మేమంతా ఆ రోజు పగలు, రాత్రి మౌనంగా ఉన్నాము. మంచి తప్ప మరేమీ మేము ఎరుగము. చివరికి ఉదయం క్షేమంగా మేల్కొన్నాము. 'హదీసు' ఉల్లేఖనకర్త ము'హమ్మద్ ఇలా అన్నారు, "నిన్న తమరు, 'ఎంత కఠినమైన విషయం అవతరించింది,' అని అన్నారు, 'దేన్ని గురించి కఠినమైన విషయం అవతరించింది' అని ప్రవక్త (స)తో విన్నవించు కున్నాను. దానికి ప్రవక్త (స),'అప్పు (ఋణం) గురించి, ఎవరి చేతిలో ము'హమ్మద్ ప్రాణం ఉందో ఆయన సాక్షి! ఒకవేళ ఎవరైనా అల్లాహ్ మార్గంలో చంపబడి మళ్ళీ సజీవంగా లేచి మళ్ళీ అల్లాహ్ మార్గంలో చంపబడి మళ్ళీ సజీవంగా లేచి మళ్ళీ అల్లాహ్ మార్గంలో చంపబడి మళ్ళీ సజీవంగా లేచినా అతనిపై అప్పు ఉంటే, అతడు అతని బాకీ తీర్చే వరకు స్వర్గం లోనికి ప్రవేశించలేడు. (అ'హ్మద్, షర్'హ్ సున్నహ్)

=====

## ١٠- بَابُ الشِّرْكَةِ وَالْوَكَالَةِ

## 10. భాగస్వామ్యం, ప్రాతినిధ్యం

1. షిర్కత్ అంటే భాగస్వామ్యం. రెండు అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు ఒక వ్యాపారంలో భాగస్వాములుగా ఉండటాన్ని భాగస్వామ్యం అంటారు. ఉదా: ఇద్దరు లేక నలుగురు వ్యక్తులు కలసి ఒక దుకాణం ప్రారంభించారు. అందరూ కలసి అమ్ముతారు, కొంటారు. అంటే ఇది భాగ స్వామ్యం అవుతుంది. ఈ పని చేసే వారిని భాగస్వాములు అంటారు. ఈ భాగస్వామ్యంలో చాలా సహాయ, సహకారాలు అందుతాయి. ఒక వ్యక్తి చేయలేని పనిని అనేకమంది కలసి చేస్తే అది చాలా సులభతరం అవుతుంది. ఇందులో అధికంగా శుభాశీస్సులు ఉంటాయి. అయితే వీరిలో ఎవరూ అవినీతికి పాల్పడరాదు. అలా చేస్తే శుభం నశిస్తుంది.

భాగస్వామ్యం రెండు రకాలు: 1. షిర్కతె మిల్క్ 2. షిర్కతె 'అఖ్‌ద్.

**1.** షిర్కతె మిల్క్: అంటే ఇద్దరు వ్యక్తులు ఒకే వస్తువుకు యజమానులు కావడం. వారసత్వం లేదా కొనటం లేదా వృత్తి మొదలైన వాటిద్వారా.

**2.** షిర్కతె 'అఖ్‌ద్: ఒక వ్యక్తి మరో వ్యక్తితో ఫలానా పనిలో నిన్ను భాగస్వామిగా చేర్చుకున్నాము. రెండవ వ్యక్తి దాన్ని స్వీకరించాడు. ధార్మిక పండితులు షిర్కతె 'అఖ్‌ద్‌ను నాలుగు రకాలుగా విభజించారు.

i. షిర్కతె ముఫావ'ద ii. షిర్కతె 'ఇనాన్ iii. షిర్తె వుజూహ్ iv. షిర్కతె 'దాయి''అ. వీటిని గురించి వివరంగా ఫిఖహ్ పుస్తకాల్లో ఉంది. భాగస్వామ్యంలోని వస్తువులను భాగస్వామి అనుమతి లేకుండా అమ్మడం ధర్మం కాదు.

వకాలత్ అంటే అప్పజెప్పుట అని అర్థం. ధార్మిక భాషలో స్వయంగా నీవుచేసే పనిని ఇతరులకు అప్ప గించటం. అతను నీ తరఫున ఆ పనిచేస్తాడు. అయితే ఆ వ్యక్తిలో ఆ పనిచేసే శక్తి, సామర్థ్యాలు ఉండాలి. నీవు ముఅక్కిల్ నీ ప్రాతినిధ్యం చేసేవారు వకీల్ అవుతాడు. వకాలత్‌కు షరతు ఏమిటంటే ముఅక్కిల్, వకీల్ ఇద్దరూ యుక్త వయస్సు, బుద్ధిబలం సరైన నిర్ణయం తీసుకునే సామర్థ్యం కలిగి ఉండాలి. మతి స్థిమితం లేనివారిని, పిచ్చి వారిని, యుక్త వయస్సుకు చేరని వారిని వకీలుగా నియమించడం మంచిదికాదు. అత్యా వసర పరిస్థితుల్లో ముస్లిమేతరులను కూడా వకీలుగా

నియమించ వచ్చును. పనివారు, సేవకులు కూడా వకీలు అవుతారు. అమ్మటంలో, కొనటంలో, అద్దె వసూలు చేయటంలో, నికా'హ్ చేయించడంలో ఇతర అత్యవసర కార్యాల్లో వకీలును నియమించ వచ్చును. వకీలును అకస్మాత్తుగా తొలగించడం కూడా ధర్మమే. భాగస్వామి తన భాగస్వామిని తన వకీలుగా నియమించ వచ్చును. వీటి గురించి ఈ క్రింది 'హదీసు'లలో పేర్కొనబడింది.

మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

٢٩٣٠ - [ ١ ] ( صحيح ) (٨٨٤/٢)

عَنْ زُهْرَةَ بْنِ مَعْبَدٍ: أَنَّهُ كَانَ يَخْرُجُ بِهِ جدُّهُ عَبْدُ اللهِ بْنِ هَشَّامٍ إِلَى السُّوْقِ فَيَشْتَرِيْ الطَّعَامَ فَيَلْقَاهُ ابْنُ عُمَرَ وَابْنُ الزُّبَيْرِ فَيَقُوْلَانِ لَهُ: أَشْرِكْنَا. فَإِنَّ النَّبِيَّ صلى الله عليه وسلم قَدْ دَعَا لَكَ بِالْبَرَكَةِ فَيُشْرِكُهُمْ. فَرُبَّمَا أَصَابَ الرَّاحِلَةَ كَمَا هِيَ فَيَبْعَثُ بِهَا إِلَى الْمَنْزِلِ وَكَانَ عَبْدُ اللهِ بْنُ هَشَامٍ ذَهَبَتْ بِهِ أُمُّهُ إِلَى النَّبِيِّ صلى الله عليه وسلم. فَمَسَحَ رَأْسَهُ وَدَعَا لَهُ بِالْبَرَكَةِ. رَوَاهُ الْبُخَارِيُّ.

2930. (1) [2/884-దృఢం]

'జుహ్‌రహ్ బిన్ మ'అబద్ కథనం: అతని తాతగారు 'అబ్దుల్లాహ్ బిన్ హిషామ్ అతన్ని బజారుకు తీసుకొని వెళ్ళే వారు. అక్కడ ఆహారధాన్యాలు కొనేవారు. 'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ మరియు 'అబ్దుల్లాహ్ బిన్ 'జుబైర్ అతన్ని కలసి, 'మమ్మల్ని కూడా ఈ సరకులో భాగస్వాములుగా చేర్చుకో, ఎందుకంటే ప్రవక్త(స) మీకు శుభం కలగాలని ఆశీర్వదించారు,' అని అన్నారు. అతను వారిని కూడా భాగ స్వాములుగా చేర్చుకున్నారు. ఒక్కోసారి ఎంత అధిక లాభం వచ్చే దంటే లాభంగా వచ్చిన ఆహార ధాన్యాలను ఒంటె నిండా ఇంటికి పంపేవారు. 'అబ్దుల్లాహ్ బిన్ హిషామ్‌ను అతని తల్లిగారు ప్రవక్త (స) వద్దకు తీసుకువెళ్ళారు. ప్రవక్త (స) 'అబ్దుల్లాహ్ బిన్ హిషామ్ తలపై తన చేతితో నిమురుతూ 'ఇతనికి శుభం కలగుగాక' అని దు'ఆ చేసారు.[93] (బు'ఖారీ)

٢٩٣١ - [ ٢ ] ( صحيح ) (٨٨٤/٢)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: قَالَتِ الْأَنْصَارُ لِلنَّبِيِّ صلى الله عليه وسلم: اقْسِمْ بَيْنَنَا وَبَيْنَ إِخْوَانِنَا النَّخِيْلَ قَالَ: "لَا تَكْفُوْنَنَا الْمَؤُوْنَةَ وَنُشْرِكُكُمْ فِيْ الثَّمَرَةِ". قَالُوْا: سَمِعْنَا وَأَطَعْنَا. رَوَاهُ الْبُخَارِيُّ.

2931. (2) [2/884-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: అన్సార్లు ప్రవక్త (స) తో ఖర్జూరపు తోటలను, ముహాజిరీన్ల మరియు మా మధ్య పంచి వేయండి అని విన్నవించుకున్నారు. దానికి ప్రవక్త (స) నేను ఖర్జూరంతోటలను పంచను. మీరు మాకు అండగా నిలబడండి. అంటే ముహాజిరీన్లకు శ్రమ కలిగించకుండా, పెట్టు బడి శ్రమ మీరే చేయండి. అయితే మేము మీ పంటలో భాగస్వాములుగా ఉంటాం. దానికి అన్సార్లు, 'మేము తమరి ఆదేశాన్ని విన్నాము. పాటిస్తాము,' అని అన్నారు.[94] (బు'ఖారీ)

٢٩٣٢ - [ ٣ ] ( صحيح ) (٨٨٤/٢)

وَعَنْ عُرْوَةَ بْنِ أَبِيْ الْجَعْدِ الْبَارِقِيِّ: أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم أَعْطَاهُ دِيْنَارًا لِيَشْتَرِيَ بِهِ شَاةً فَاشْتَرَى لَهُ شَاتَيْنِ فَبَاعَ إِحْدَاهُمَا بِدِيْنَارٍ وَأَتَاهُ بِشَاةٍ وَدِيْنَارٍ فَدَعَا لَهُ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم فِيْ بَيْعِهِ بِالْبَرَكَةِ فَكَانَ لَوِاشْتَرَى تُرَابًا لَرَبِحَ فِيْهِ.رَوَاهُ الْبُخَارِيُّ.

2932. (3) [2/884-దృఢం]

'ఉర్‌వహ్ బిన్ అబిల్ జ'అద్ అల్ బారిఖీ కథనం: ఒకసారి ప్రవక్త (స) అతనికి ఒక అష్రఫీ ఇచ్చి తన కోసం ఒక మేక కొనుక్కురమ్మని పంపారు. అతడు ఒక అష్రఫీలో రెండు మేకలను కొని ఒక మేకను ఒక అష్రఫీకి అమ్మి, ప్రవక్త (స)కు ఒక మేకను ఒక అష్రఫీని తెచ్చి ఇచ్చారు. ప్రవక్త (స) 'వ్యాపా రంలో అతనికి శుభం కలగాలని' దీవించారు. ఆ తరువాత అతడు మట్టితో వ్యాపారం చేసినా అందులో అతనికి లాభం కలిగేది.[95] (బు'ఖారీ)

---

93) వివరణ-2930: అందువల్లే అతనికి ఎప్పుడూ శుభం కలిగేది. అయితే వ్యాపారంలో భాగస్వాములుగా చేర్చుకోవడం ధర్మమేనని ఈ 'హదీసు' ద్వారా తెలిసింది.

94) వివరణ-2931: అంటే ముహాజిరీన్లు తమ ఇల్లూ వాకిలీ, ఆస్తులు మొదలైనవి వదలి మక్కహ్ నుండి మదీనహ్ వలస వెళ్ళినప్పుడు, అన్సార్లు వారిని ఆదరించి చేర్చుకున్నారు. మా ఖర్జూరపు తోటలను మాకు మా సోదరులు ముహాజిరీన్ల మధ్య పంచి వేయండని ప్రవక్త (స)ను కోరారు. దానికి ప్రవక్త (స) నేను వాటిని పంచను, ఎందుకంటే వీరికి వ్యవసాయం తెలియదు. అంతేకాదు వీరు తోటలకు కాపలా కాయ లేరు కూడా. కనుక అన్నీ మీరే చేయండి. వీరు శ్రమించ లేరు. పంట పండిన తర్వాత ఇద్దరూ పంచుకు తినండి అని అన్నారు. దాన్ని వారు స్వీకరించారు.

95) వివరణ-2932: ఈ 'హదీసు' ద్వారా వకీలు నియమించ వచ్చని తెలిసింది.

## రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

٢٩٣٣ - [ ٤ ] ( لم تتم دراسته ) (٨٨٥/٢)

عَنْ أَبِيْ هُرَيْرَةَ رَفَعَهُ قَالَ: "إِنَّ اللهَ عَزَّ وَجَلَّ يَقُوْلُ: أَنَا ثَالِثُ الشَّرِيْكَيْنِ مَا لَمْ يَخُنْ أحدهما صَاحِبَهُ فَإِذَا خَانَهُ خَرَجْتُ مِنْ بَيْنِهِمَا". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَزَادَ رَزِيْنُ: "وَجَاءَ الشَّيْطَانُ".

2933. (4) [2/885-అపరిశోధితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఇద్దరు భాగస్వాములు పరస్పరం ద్రోహం తలపెట్టనంత వరకు నేను వారిలో మూడో భాగస్వామి నౌతాను. వారిలో ఎవరైనా ద్రోహం చేస్తే, నేను వారి మధ్యనుండి తొలగి పోతాను" అని అల్లాహ్(త) ఆదేశించాడు. (అబూ దావూద్, ర'జీన్).

మరో ఉల్లేఖనంలో ఇలా ఉంది: "షైతాన్ వారి మధ్య వస్తాడు." [96]

٢٩٣٤ - [ ٥ ] ( صحيح ) (٨٨٥/٢)

وَعَنْهُ عَنِ النَّبِيِّ صلى الله عليه وسلم قَالَ: "أَدِّ الْأَمَانَةَ إِلَى مَنِ ائْتَمَنَكَ. وَلَا تَخُنْ مَنْ خَانَكَ". رَوَاهُ التِّرْمِذِيُّ وَأَبُوْ دَاوُدَ وَالدَّارِمِيُّ.

2934. (5) [2/885-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "అమానతుదారులు తమ అమానతులను అప్పగించాలి. మీకు ద్రోహం చేసినవాడికి ద్రోహం చేయకూడదు." (తిర్మిజి', అబూ దావూద్, దారమి)

٢٩٣٥ - [ ٦ ] ? (٨٨٥/٢)

وَعَنْ جَابِرٍ قَالَ: أَرَدْتُ الْخُرُوْجَ إِلَى خَيْبَرَ. فَأَتَيْتُ النَّبِيَّ صلى الله عليه وسلم. فَسَلَّمْتُ عَلَيْهِ. وَقُلْتُ: إِنِّي أَرَدْتُ الْخُرُوْجَ إِلَى خَيْبَرَ فَقَالَ: "إِذَا أَتَيْتُ وَكِيْلِيْ فَخُذْ مِنْهُ خَمْسَةَ عَشَرَ وَسْقًا فَإِنِ ابْتَغَى مِنْكَ آيَةً فَضَعْ يَدَكَ عَلَى تَرْقُوْتِهِ". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

2935. (6) [2/885-?]

జాబిర్ (ర) కథనం: నేను 'ఖైబర్ వెళదామని నిశ్చయించు కున్నాను. దాని అనుమతి కోసం ప్రవక్త (స) వద్దకు వెళ్ళాను. నేను ప్రవక్త (స) కు సలామ్ చేసి, " 'ఖైబర్ వెళ్ళాలను కుంటున్నాను,' అని విన్నవించుకున్నాను. దానికి ప్రవక్త (స), 'సరే నువ్వు 'ఖైబర్ వెళ్ళు, అక్కడ నా వకీలు ఉన్నాడు. నువ్వు నా వకీలు దగ్గరకు వెళ్ళి 15 వసఖ్‌ల ఖర్జూరాలు తీసుకురా. ఒకవేళ అతను నిన్ను ఏదైనా సూచిక అడిగితే నీవు నీ చేతిని గొంతుపై పెట్టాలి,' అని సూచించారు. (అబూ దావూద్)

## మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِثُ

٢٩٣٦ - [ ٧ ] ( لم تتم دراسته ) (٨٨٥/٢)

عَنْ صُهَيْبٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "ثَلَاثٌ فِيْهِنَّ الْبَرَكَةُ: الْبَيْعُ إِلَى أَجَلٍ وَالْمُقَارَضَةُ وَإِخْلَاطُ الْبُرِّ بِالشَّعِيْرِ لِلْبَيْتِ لَا لِلْبَيْعِ". رَوَاهُ ابْنُ مَاجَهُ.

2936. (7) [2/885-అపరిశోధితం]

సుహైబ్ (ర) కథనం: ప్రవక్త (స) ఇలా ప్రవచించారు: "మూడు విషయాల్లో శుభం ఉంది. ఉద్దెర అమ్మకంలో, ముఖార'దత్‌లో, అమ్మటానికి కాకుండా, తినటానికి యవ్వలను గోదుమలతో కలపటంలో." [97] (ఇబ్నె మాజహ్)

---

96) వివరణ-2933: అంటే అల్లాహ్ (త) తన దయా కారుణ్యాల ద్వారా ఆ ఇద్దరు భాగస్వాముల మధ్య ఉంటాడు. ఫలితంగా వారి మధ్య కారుణ్య శుభాలు వారిద్దరూ పరస్పరం ద్రోహం తలపెట్టనంతవరకు ఉంటాయి. వారిలో ఎవరైనా ద్రోహం తలపెడితే దైవకారుణ్యం వారి మధ్య నుండి తొలగి పోతుంది. షైతాన్ వారి మధ్య ప్రత్యక్షమవుతాడు.

97) వివరణ-2936: ముఖారజత్ అంటే ముజారబత్. వ్యాపారం చేయటానికి ఒక వ్యక్తికి డబ్బు ఇవ్వటం లాభాన్ని ఇద్దరూ పంచుకోవటం. ఉదా: మీరు జైద్‌కి వ్యాపారం చేయమని 100 రూపాయలు ఇచ్చారు. డబ్బు మీది. వ్యాపారం చేసేవాడు 'జైద్. దానివల్ల వచ్చే లాభాన్ని మీరిద్దరూ చెరిసగం లేదా 3/4 లేదా 1/3 పంచుకుంటారు. ఈ వ్యవహారాన్ని ముజారబత్ అంటారు. డబ్బు ఇచ్చే వ్యక్తికి "రబ్బుల్ మాల్", వ్యాపారం చేసేవారిని "ముజారిబ్" అంటారు. షరతులతో కూడుకున్న ఇటువంటి వ్యవహారం ధర్మసమ్మతమే. 1. ముందు ఇవ్వవలసిన నిర్ణీత పెట్టుబడిని ఇంత ఇస్తానని తెలియపరచాలి. 2. ఆ డబ్బును ముజారిబ్‌కి ఇచ్చి వేయాలి. తన వద్ద ఉంచకూడదు. 3. ఇంత కాలం లాభం మాదని ఇంత మీదని ముందే నిర్ణయించుకోవాలి. 4. ప్రతి నెల నాకు ఇంత లాభంగా లభిస్తూ ఉండాలని మిగతాది ముజారిబ్‌ది అని అంటే అది వడ్డీ అవుతుంది. అది నిషిద్ధం. 5. ఒకవేళ లాభనష్టాల్లో ఇద్దరూ భాగ స్వాములైతే ఈ వ్యవహారం రద్దవు తుంది. నష్టం

٢٩٣٧ - [ ٨ ] ( لم تتم دراسته ) (٨٨٦/٢)

وَعَنْ حَكِيْمِ بْنِ حَزَامٍ أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم بَعَثَ مَعَهُ بِدِيْنَارٍ لِيَشْتَرِيَ لَهُ بِهِ أُضْحِيَةً فَاشْتَرَى كَبْشًا بِدِيْنَارٍ وَبَاعَهُ بِدِيْنَارَيْنِ فَرَجَعَ فَاشْتَرَى أَضْحِيَةً بِدِيْنَارٍ فَجَاءَ بِهَا وَبِالدِّيْنَارِ الَّذِيْ اسْتَفْضَلَ مِنَ الْأُخْرَى فَتَصَدَّقَ رَسُوْلُ اللهِ صلى بِالدِّيْنَارِ فَدَعَا لَهُ أَنْ يُّبَارَكَ لَهُ فِيْ تِجَارَتِهِ. رَوَاهُ التِّرْمِذِيُّ.

2937. (8) [2/886-అపరిశోధితం]

ప్రవక్త (స) 'హకీమ్ బిన్ 'హి'జామ్‌ను ఒక అష్రఫీ ఇచ్చి, ఖుర్బానీ జంతువు కొనుక్కురమ్మని పంపారు. అతను ఒక అష్రఫీకి బదులుగా ఒక గొర్రెపోతును కొన్నారు. దారిలో మళ్ళీ దాన్ని రెండు అష్రఫీలకు అమ్మివేసారు. మళ్ళీ ఒక అష్రఫీకి ఒక గొర్రెపోతును కొన్నారు. ఆ గొర్రెపోతును లాభంగా వచ్చిన ఆ అష్రఫీని ప్రవక్త (స) వద్దకు తీసుకు వచ్చారు. జరిగినదంతా చెప్పారు. ప్రవక్త (స) ఖుర్బానీ జంతువును తీసుకున్నారు. లాభంగా వచ్చిన ఆ అష్రఫీని దానం చేసారు. ఇంకా అతని వ్యాపారంలో శుభం కలగాలని దు'ఆ చేసారు. (తిర్మిజి', అబూ దావూద్)

=====

## ١١- بَابُ الْغَصْبِ وَالْعَارِيَةِ

## 11. 'గ'స్‌బ మరియు వాడుకోనివ్వటం

1. ఇతరుల హక్కులను బలవంతంగా కొల్లగొట్ట టాన్ని, దోచుకోవటాన్ని 'గ'స్‌బ అంటారు. ఉదా: ఇతరుల భూములు, ఇళ్ళు, ఆస్తులు దోచుకోవటం. లేదా ఇతరుల దుస్తులు, పుస్తకాలు అధర్మంగా దొంగలించడం ఇవన్నీ దురాక్రమణ అవుతాయి. ఇవన్నీ అత్యాచారాలు. ఇవన్నీ నిషిద్ధం. అదే విధంగా దురాక్రమణ ద్వారా వచ్చిన సంపాదన కూడా నిషిద్ధమే. ఇటువంటి వ్యక్తుల ఆరాధనలు, ప్రార్థనలు ఇతరుల హక్కులను చెల్లించనిదే స్వీకరించబడవు. భూ ఆక్రమణలకు పాల్పడేవారి కోసం అనేక శిక్షలు ఉన్నాయి. అతన్ని భూమిలో కూర్చివేయటం జరుగు తుంది. అంతేకాదు తీర్పుదినం నాడు ఆ భూములకు సమానంగా మెడలో హారం వేసి తీర్పుమైదానంలోనికి రప్పించడం జరుగుతుంది.

2. 'ఆరియత్ అంటే అడిగి తీసుకొని లాభం పొందటం అంటే బదులు లేకుండా ఒక వస్తువును ఇతరులకు ఇవ్వడం. ఉదా: రెండు మూడు రోజుల కోసం ఎవరైనా మిమ్మల్ని ఖుర్ఆన్ అడిగితే మీరు ఇవ్వటం. అతను పఠించి దానిద్వారా లాభం పొందటం. తరువాత వాగ్దానం ప్రకారం మీకు తిరిగి ఇచ్చి వేయటం. 'ఆరియత్‌గా ఇచ్చే వ్యక్తిని ము'అయ్యిర్, తీసుకునే వ్యక్తిని ముస్త'యీర్, వస్తువును ముస్తఆర్, అని అంటారు. షరతు ఏమిటంటే కేవలం దాని ద్వారా లాభం పొందాలి. ముస్త'యిర్ యజమాని కాజాలడు. వాగ్దానం ప్రకారం ముస్త'యీర్ ఆ వస్తువును తిరిగి ఇచ్చివేయాలి.

### మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

٢٩٣٨ - [ ١ ] ( متفق عليه ) (٨٨٧/٢)

عَنْ سَعِيْدِ بْنِ زَيْدٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ أَخَذَ شِبْرًا مِنَ الْأَرْضِ ظُلْمًا فَإِنَّهُ يُطَوَّقُهُ يَوْمَ الْقِيَامَةِ مِنْ سَبْعِ أَرْضَيْنَ".

2938. (1) [2/887-ఏకీభవితం]

స'యీద్ బిన్ 'జైద్ (ర) కథనం: ప్రవక్త (స)ను ఇలా అంటూ ఉండగా నేను విన్నాను, "అధర్మంగా ఇతరుల ఒక్క జానెడు భూమిని దోచుకున్నవాడికి తీర్పుదినం నాడు ఏడు భూముల భారం గల హారాన్ని మెడలో వేయడం జరుగు తుంది.[98] (బు'ఖారీ)

---

పెట్టుబడి దారునిది అవుతుంది. లాభంలో ఇద్దరూ భాగస్వాములౌతారు. కష్టపడేవానిది కష్టం వరకే బాధ్యత. నష్టంవస్తే అది పెట్టుబడిదారునిదే అవుతుంది.
6. పెట్టుబడిదారుడు ఏ వ్యాపారానికి డబ్బు ఇస్తే ఆ వ్యాపారమే చేయాలి. పెట్టుబడి దారుని అనుమతి లేకుండా మరో వ్యాపారం చేయకూడదు. అతని ఇష్టానికి వ్యతిరేకంగా ప్రవర్తించకూడదు. 'హకీమ్ బిన్ హిజామ్ ఉల్లేఖనం ద్వారా తెలిపినట్లు ఉండాలి. (దారు ఖుతునీ, బులూగుల్‌మరామ్)
ఒకవేళ ఈ వ్యవహా రంలో కొంత నష్టం వస్తే, ఆ నష్టాన్ని లాభం ద్వారా పూర్తి చేయాలి. అంతకూ పూర్తి కాకపోతే పెట్టుబడి ద్వారా పూర్తి చేయాలి. ఈ ముజారబత్ వల్ల చాలా శుభం కలుగుతుంది, పై 'హదీసు' ప్రకారంగా.

98) వివరణ-2938: భూమిలో ఏడు పొరలు ఉన్నాయి. జానెడు భూమిని ఆక్రమించుకున్నవాడు ఏడు పొరల భూమిని ఆక్రమించు కున్నట్టే. కనుక తీర్పుదినం నాడు ఏడు పొరల బరువుగల కంఠహారాన్ని అతని మెడలో